




# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 17 | ఏప్రిల్ | 2026 | పేజీలు 7 | www.manamepaper.com


## ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపాల్‌లు
# కృషి చేయాలి

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ల పనితీరు ఇంకా మెరుగుపడాలి**

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం**

**జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల పై విశ్లేషణ తో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టిన పనుల పురోగతి పై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.


నల్లగొండ–ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి) :ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు బాగున్నాయని, మరికొన్ని కళాశాలల్లో తక్కువగా ఉన్నాయని ,అలా కాకుండా జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, అందులో భాగంగానే వచ్చేవిద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి ఎక్కువ మొత్తంలో ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం ఫలితాలు తక్కువగా వచ్చిన కళాశాలల్లో ప్రత్యేకించి ఫెయిల్ అయిన విద్యార్థులపై విశ్లేషణ నిర్వహించి ఈనెల 17 నుండే రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టులు తప్పిపోయిన

- మిగతా 2లో..

## నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను
# కలెక్టర్ పరిశీలన




కోదాడ, ఏప్రిల్ 16(మనం న్యూస్) : జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో 10 కోట్ల వ్యయంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి సౌజన్యంతో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ భవనాన్ని పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. తదుపరి కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ రోడ్లు, భవనాల అతిథి గృహాన్ని పరిశీలించి నాణ్యత, నూతన టెక్నాలజీతో నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా
# వసంత పాటేల్

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం**

నల్లగొండ–ఏప్రిల్ 16( మనం ప్రతినిధి) : నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వసంత్ పాటేల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసే బదిలీపై నల్లగొండ జిల్లాకు విచ్చేసిన వసంత్ పాటేల్ గారికి నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.కొత్తగూడెం నుండి నల్లగొండ జిల్లాకు విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ గారికి బార్ అసోసియేషన్ హాల్లో స్వాగత సభను ఏర్పాటు చేసి వారికి సాదరంగా ఆహ్వానించి పూల బొకే లతో స్వాగతం పలకడం జరిగింది. ఇదే సందర్భంలో నల్లగొండ జిల్లా మహిళా కోర్టు జడ్జిగా/4వ అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తూన్న కే.కవిత గారికీ, పదోన్నతి కల్పిస్తూ ఇదే నల్లగొండ జిల్లాలో మొదట అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. వారిని కూడా బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించడం జరిగింది.గతంలో వసంత్ పాటేల్ సూర్యాపేట భువనగిరి, వికారాబాద్, మహబూబాబాద్ లలో



# ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపాల్‌లు కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు తక్షణమే ఫీజు చెల్లించేలా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, ఈ విషయమై ఈ నెల 17న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.జిల్లాలో పదవ తరగతి తో ఏ విద్యార్థి ఆగిపోకుండా ఇంటర్లో ప్రవేశం పొందేలా అందరూ పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎక్కడైనా విద్యార్థులు ఫెయిల్ అయినచోట అందుకు గల కారణాలను విశ్లేషించాలని, వారు తిరిగి సప్లమెంటరీ ద్వారా పాస్ అయ్యేందుకు అవసరమైన మెటీరియల్ అందించాలని, పరీక్షల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఇందుకు షెడ్యూల్ ను రూపొందించాలని, ఏ సబ్జెక్టులో ఎక్కువమంది ఫెయిలయ్యారో గుర్తించి సబ్జెక్టుల వారిగా సంబంధిత లెక్చరర్స్ తో తరగతులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్స్ తో పాటు, లెక్చరర్ లందరూ ఇంటర్మీడియట్ పరీక్షలను సీరియస్ గా తీసుకోవాలని, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అన్ని కళాశాలల్లో రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని, తరగతుల వారిగా , సబ్జెక్టు వారి గా విశ్లేషణ చేయాలని , తప్పనిసరిగా పాస్ అవుతామనే భరోసాను విద్యార్థులలో కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎఫ్ ఆర్ ఎస్ ను ఆక్టివేట్ చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని, పదవ తరగతి చదివిన విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి కళాశాల వారిగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఆయా కళాశాలల్లో చేపట్టిన పనులు, వాటి నిర్వహణ, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్ తదితర పనులపై ఆయన కళాశాల వారీగా సమీక్ష నిర్వహించారు. పనులు పూర్తయిన చోట యుటిలైజేషన్ సర్టిఫికెట్లను తక్షణమే ఇవ్వాలని, తాగునీరు ,శానిటేషన్, ఫర్నిచర్ తదితర పనులన్నీ 15 రోజుల్లో పూర్తి అయ్యేలా చూడాలని, మధ్యాహ్న భోజనం వండేందుకు ముందే కిచెన్ చూసుకోవాలని ఆదేశించారు. కాగా ఈ సంవత్సరం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరం 62.81 శాతం సాధించి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలువగా, రెండవ సంవత్సరం ఫలితాలలో 73.69 శాతాన్ని సాధించి 12వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 1000 మార్కులకు గాను, 974 మార్కులు సాధించిన ఎన్. రిషితను ,అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 481 మార్కులు సాధించిన ఎస్. చందనను,438 మార్కులు సాధించిన తుబా ఫర్వీన్ లను జిల్లా కలెక్టర్ శాలువా, పూల బొకేతో సన్మానించారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఉన్నారు.

# నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వసంత పాటేల్

మొదటి పేజీ తరువాయి

న్యాయమూర్తిగా పనిచేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ మాట్లాడుతూ ఇక్కడి న్యాయవాదులను సమన్వయం చేసుకొని కక్షిదారులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేస్తానని వారన్నారు. జిల్లా న్యాయస్థానం ఆవరణంలో పెండింగ్ లో ఉన్న మౌలిక వసతులను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. న్యాయవాదులకు సంబం ధించిన వృత్తిపరమైన సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని వారన్నా రు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ సతీష్ కుమార్, ప్రధాన



కార్యదర్శి బి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పజారి స్వామి గౌడ్,నూకల సంధ్యారాణి, సహాయ కార్యదర్శి సూరేపల్లి అమరావతి, కోశాధికారి ఎండి ఫిరోజ్, గేమ్స్ సెక్రటరీ ఎన్ ప్రసన్నకుమార్, లైబ్రరీ సెక్రటరీ రామకృష్ణ,సభ్యులు గుర్రం వెంకటరెడ్డి, జెనిగల రాములు, పందుల సైదులు కేవన్ కుమార్,నాంపల్లి భాగ్యమ్మ ఎం.ప్రగతి దువ గీత మరియు సీనియర్ న్యాయవాదులు కట్టా ఆనంత రెడ్డి జి.జవహర్ లాల్, జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

### గైహాజరు అయిన ఎక్సైజ్ శాఖ,సోషల్ వెల్ఫేర్ వార్డెన్



నాగారం,ఏప్రిల్ 16, మనం న్యూస్ : నాగారం మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా విద్యా అధికారి అశోక్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.మండల అధికారులు ప్రగతి ప్రణాళిక నివేదికలను చదివి వినిపించారు. పాఠశాలలను,అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించడం లేదంటూ మండల విద్యాధికారి,అంగన్వాడి సూపర్వైజర్ పై ప్రత్యేక అధికారికి మండల ప్రజలు, ఆయా గ్రామాల సర్పంచులు ఫిర్యాదులు చేశారు. ఈటూరు అంగన్వాడి భవనం శిధిలావస్థకు చేరి ప్రమాదకర పరిస్థితిలో ఉందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఈటూరు సర్పంచ్ దామోదర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, కల్పించాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి ఫిర్యాదులను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. సమావేశ ముఖ్య అతిథి మాట్లాడిన అనంతరం జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని నివేదికను చదివి వినిపించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ పరిణామంతో సభ మర్యాదను, ప్రత్యేక అధికారి ని కుడా అగౌరవ పరిచినట్లు అయింది అని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ డిఈ రమేష్, తహసిల్దార్ దేవేంద్ర ప్రసాద్, ఎంపిడివో బీమ్ సింగ్, సిఐ నాగేశ్వరరావు,ఎస్ఐ చిరంజీవి,ఏవో కృష్ణ కాంత్, ఎంఈఓ ప్రభాకర్,మండల వైద్యాధి కారి నాగరాజు,ఏపిఎం చంద్రశేఖ ర్, పిఆర్ ఎఈఈ మహేష్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రబాబు సర్పంచులు,జిపిఓ లు కార్యదర్శులు,అంగన్వాడి, టీచర్ లు పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధి లేకుండా మాట్లాడడం బిజెపి నాయకులకు సరికాదు



సూర్యాపేట ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణ ఏర్పాటు పట్ల మొదటి నుండి బిజెపి నాయకులు బుద్ధి లేకుండానే మాట్లాడుతున్నారని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ విమర్శించారు మోడీ తల్లి పిల్లను వేరు చేసిండని మాట్లాడాడు నేడేమో ఇంగిత జ్ఞానం కోల్పోయిన తేజస్వి తెలంగాణపై కారు కూతలు కూస్తున్నాడని ధర్మార్జున్ విమర్శించారు. తేజస్విసూర్య వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి అని డిమాండ్ చేశారు. 60 ఏళ్ల పాటు కొట్లాడి ఎన్నో పోరాటాలతో త్యాగాలతో ఆత్మబలిదానాలు చేసుకొని సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల బిజెపి నాయకులు అర్థరహితంగా మాట్లాడుతున్నారు. తెలంగాణలో బిజెపికి భవిష్యత్తు లేదు అని అర్థమైన తర్వాత బిజెపి నాయకులు మత స్థిమితం కోల్పోయి వ్యవహరిస్తున్నారు రాష్ట్ర బీజేపీ నాయకులు తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు

# 33 వ వార్డులో సీసీ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన

### దశల వారీగా కోదాడ మున్సిపల్ అభివృద్ధికి కృషి: చైర్ పర్సన్ కుసుమ

కోదాడ, ఏప్రిల్ 16(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి కోదాడ మున్సిపాలిటీని దశలవారీగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం అన్నారు. మున్సిపల్ కమిషనర్ రమాదేవి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి స్థానిక వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి యేసు పాదంలతో కలిసి సిసి డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం



ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న 35 వ వార్డుల అభివృద్ధికి పాలకవర్గం తో కలిసి కృషి చేస్తానని పాలకవర్గం కోదాడ మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలో పనులు నిర్వహిస్తున్న గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలతో పనులు నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ డిఈ, యువ నాయకులు ఎండి ఇమ్రాన్, సంతోష్, రోషన్, 34 వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు, స్థానిక సీఎస్ఐ పాస్టర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

కోదాడ, ఏప్రిల్ 16(మనం న్యూస్): కోదాడ డిపోలో దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల వారి జీవితాలలో వెలుగులు నింపిన ఆశాజ్యోతి, సూర్యుడు భారతరత్న, భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాస రావు, సూపరిండెంట్ నాగిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, ఎంపిసి రావు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కోదాడ బస్ స్టేషన్ మేనేజర్ సైదులు, ఎస్సీ, ఎస్టీ రీజియన్ కమిటీ ఉపాధ్యక్షురాలు పులిజ్యోతి, కోదాడ డిపో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు పులి అంజలి, ఉపాధ్యక్షురాలు ఖమ్మంపాటి సుధారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లపల్లి రాంబాబు, కార్యదర్శి కోలంపూడి రత్నం, ఆయా పదవులలో కొలువైయున్న అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కంట్రోలర్లు, సూపర్వైజర్లు, ఏడీసీలు, గ్యారేజ్ సోదరులు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు అందరూ పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల సభ

### హాజరైన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



కోదాడ, ఏప్రిల్ 16(మనం న్యూస్): 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కోదాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుబుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం. ఈ నేపథ్యంలో వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల తమ సమస్యలు పరిష్కారమవుతున్నాయని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా అడిగి తెలుసు కున్నారు. అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని... ప్రతి గడపకి అందించేందుకు.. జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. మండల సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోసూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో హుస్సేన్, ఏఈ హౌసింగ్ జేఏఎన్ మూర్తి, ఎంపిఓ రాంబాబు, ఏవో రజని, గ్రామపంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ ఎన్నికలు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 16, మనం న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఆ సంస్థ చైర్మన్ కోటేశ్వరి గురువారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకట రమణ ను సంస్థ కమిటీ సభ్యులతో కలిసి కమిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధానాలు, సభ్యుల నమోదు, ఎన్నికల తేదీల ఖరారు వంటి అంశాలపై చర్చించారు. ఎన్నికలను పారదర్శకంగా, సమయపాలనతో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



## మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏఈ శ్రీనివాసరావు



చిలుకూరు ఏప్రిల్ 16 (మనం న్యూస్) చిలుకూరు మండల పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రం లో మరమతుల కారణంగా రేపు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు చిలుకూరు సబ్ స్టేషన్ పరిధిలోని కొన్ని గ్రామాలకు చిలుకూరు, జానకి నగర్ , దూదియా తండా, నారాయణపురం సీతారాంపురం శీతల తండా కొండాపురం రామచంద్ర నగర్ విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కావున విద్యుత్ వినియోగదారులందరూ మా యొక్క విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ శ్రీనివాసరావు అన్నారు

## హిందూ శ్మశాన వాటికలో మరమ్మతులు

నడిగూడెం, ఏప్రిల్ 16(మనం న్యూస్): మండల పరిధిలోని చెన్నకేశవపురం గ్రామం లో గురువారం హిందూ స్మశాన వాటికలో మ–రమతులు చేపట్టిన సర్పంచి గోసుల రాజేష్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య, వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్, గ్రామ పెద్దలు గుజ్జర్లపూడి అర్జున్ రావు, మేకల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పేరెల్లి వెంకులు, తదితరులు పాల్గొన్నారు.





## నామినేషన్లు దాఖలు చేసిన కోఆప్షన్ నెంబర్లు

తిరుమలగిరి ఏప్రిల్ 16 (మనం న్యూస్) : తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ ఎన్నికకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు గురువారం కమిషనర్ రామచంద్రరావుకు నామినేషన్ దాఖలు చేశారు. గుగులోత్ దేశ నాయక్. షేక్.యాకుబ్ పాషా. మహమ్మద్ జకియా మోడపు పద్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, వైస్ చైర్మన్ గోవిందమ్మ రవీందర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం




చింతలపాలెం ఏప్రిల్ 16, (మనం న్యూస్) : చింతలపాలెం మండల కేంద్రం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ (ఏడి సర్వేలెన్స్) శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్వో రామకృష్ణారె డ్డి, ఎంపీడీవో రామచంద్రయ్య, ఎంపీవో భూపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు ,ఏవో శశాంక, ఎంఈఓ శ్రీనివాస్, కరెంటు ఏఈ సైదయ్య, ఏపీఎం శేషయ్య, ఉపసర్పంచ్ లు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు సరిత, వీణతో పాటు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, వీవోఏలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన పథకాలు, అమలు విధానం మరియు ప్రగతి వివరాల ను ప్రజలకు వివరించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు నరాల కొండారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడు తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రైతు భరోసా రూ. 6000, మహిళా సంఘాలకు భారీ రుణాలు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు, ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరారెడ్డికి బొల్లం పరామర్శ



కోదాడ, ఏప్రిల్ 16(మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గాదె వీరారెడ్డి నీ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గురువారం అడ్లూరు లోని ఆయన నివాసంలో పరామర్శించారు. గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయి సమాచారం కొరకు ఆర్టిఐ దావా వేయగా గ్రామ సభ జరుగుతున్న సమయం లో కొందరు కాంగ్రెస్ నాయకులు వీరారెడ్డిపై రాళ్ళతోదాడి చేసి గాయపరచగా ప్రస్తుతం మంచానికే పరిమితం కాగా నేడు పరామర్శించి భరోసా కల్పించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాపుగల్లు గ్రామ సర్పంచి దొంతగాని అప్పారావు, అడ్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పిచ్చిరెడ్డి, పెదపోలు కొండలు, కాపుగల్లు గ్రామ శాఖ అధ్యక్షుడు బాల బోయిన పాపారావు, బాల బోయిన వెంకటేశ్వర్లు, ఒర్సు గోపి, బాలేబోయిన వేలాద్రి, పొట్ట కిరణ్, కూచిపూడి మాజీ సర్పంచి శెట్టి సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకంపై అవగాహన

ఆత్మకూర్ ఎస్ ఏప్రిల్ 16 మనం న్యూస్ : వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలామంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి పౌరుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. గురువారం మండల కేంద్రంలో అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ అవగాహనపై బైక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ వాడకం పై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం వల్ల మన ప్రాణం కాపాడుకోవడంతోపాటు మన కుటుంబానికి రక్షణగా నిలిచి వాళ్ళం అవుతాం అన్నారు. హెల్మెట్ వాడకంపై ప్రతి గ్రామపంచాయతీలో తీర్మానం చేసి హెల్మెట్ ఉంటేనే గ్రామంలోకి అనుమతించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై పోలీస్ స్టేషన్ ఆవరణలోనికి వచ్చే ప్రతి వాహనదారుడు కూడా హెల్మెట్ ధరించి రావాలని లేనిచో అనుమతించమన్నారు. ఈ బైక్ ర్యాలీలో ఎస్సై తో పాటు ఎంపీడీవో హసీం, తాహసిల్దార్ అమీన్ సింగ్, స్టేషన్ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలి

**రైతు ధాన్యానికి సెక్యూరిటీగా నల్ల పట్టాలు పంపిణీ చేయ్యాలి**

**రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి**



పెన్‌పహాడ్ ఏప్రిల్ 16 (మనం న్యూస్):మండలంలోని అనాజీపురం, సింగారెడ్డి పాలెం మహమ్మదాపురం మాచారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం వచ్చి 23 రోజులు గడుస్తున్నా, నేటికీ కాంటాలు వేయకపోవడంపై రైతు సంఘం మండల కార్యదర్శి వీరబోయిన రవి ఆవేదన వ్యక్తం చేశారు గురువారం మండలంలోని అనాజీపురం ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అష్టకష్టాలు పడి పండించిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువస్తే, నిర్వాహకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే ధాన్యాన్ని కాంటాలు వేసి,కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని (లిఫ్టింగ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సన్న రకం వరి పండించిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అందించాలని రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో పాటు, రైతు బీమా సౌకర్యాన్ని పటిష్టం చేయాలని, రైతాంగానికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతుల ధాన్యం అకాల వర్షాలకు తడిచిపోకుండా నల్ల పట్టాలను వెంటనే పంపిణీ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు వెంపటి లక్ష్మయ్య, ఊట్కూరి మల్లారెడ్డి, అక్కనపెల్లి బాలయ్య, తండు సైదులు, బోర గట్టయ్య, నూకల వీరమ్మ, ఊట్కూరు సైదమ్మ, చెన్ను నాగిరెడ్డి, రాయులు, వెంకట్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అందించాలి

**మండల ప్రత్యేక అధికారి నరసింహులు**

ఆత్మకూరు ఎస్. ఏప్రిల్ 16 మనం న్యూస్ : ప్రభుత్వం ప్రవేశపెట్టె సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని ప్రత్యేక అధికారి టి. నర్సింహులు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన– 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు పూర్తి స్థాయిలో అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని అన్నారు. మండల వైద్యాధికారి రమ్య మాట్లాడుతూ గ్రామాలో వైద్య సిబ్బంది అందుబాటులో వున్నారని ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వారిని కలిసి చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అమీన్ సింగ్ , మండల వ్యవసాయ అధికారి దివ్య , ఎంపిఓ ప్రియాంక , ఏపీఓ ఈశ్వర్ , ఎంఈఓ దారసింగ్, ఏపిఎం రాము , ఇరిగేషన్ ఏఈ రవి కుమార్, హౌసింగ్ ఏఈ సిద్ధు, ఐసిడిఎస్ అధికారి చైతన్య, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు పాల్గొన్నారు.



# తహసిల్దార్‌కు సర్పంచ్‌ల సన్మానం

**ప్రజలకు నిస్వార్ధ సేవలు అందించాలి**

**ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలి**

పెన్ పహాడ్ ఏప్రిల్ 16 (మనం న్యూస్):ఇటీవల నూతన తహసిల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డిని పలు గ్రామాల సర్పంచ్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజలకు అవసరమైన జనన, మరణ, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఈబీసీ, ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ పత్రాలు వంటి సర్టిఫికెట్లను జాప్యం లేకుండా త్వరితగతిన జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు గ్రామాల నుండి వచ్చే ప్రజలకు అవసరమైన సేవలు ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అంతకుముందు తహసీల్దారును శాలువ కప్పి ఘనంగా సన్మానించారు తహసిల్దార్‌ను కలిసిన వారిలో వివిధ గ్రామాల సర్పంచ్లు ఒగ్గు రవి,నాతాల వెంకటరెడ్డి, సంకరమద్ది నిరంజన్ రెడ్డి, ఒగ్గు కిరణ్,పందుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# లోక్ సభలో మహిళా బిల్లు ఆమోదంపై మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ హర్షం


**బిల్లు ఆమోదం తో మహిళలకు రాజ్యాధికారం మరింత భాగస్వామ్యం**

**మహిళా సాధికారతకు మహిళా రిజర్వేషన్ బిల్లు పునాది**



కోదాడ, ఏప్రిల్ 16(మనం న్యూస్): లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం తో లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలో 33 శాతం స్థానాలు మహిళలకు చట్ట బద్ధంగా దక్కుతాయన్నారు.బిల్లు ఆమోదం తో మహిళల కు రాజ్యాధికారం లో మరింత భాగస్వామ్యం దక్కుతుందన్నారు.మహిళా సాధికారతకు మహిళా రిజర్వేషన్ బిల్లు పునాది అన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు మంచి అవకాశం అన్నారు. దేశ యావత్ మహిళా లోకం నేడు ఆనందోత్సవాల్లో ఉందన్నారు.

# సిబిఎస్ఈ ఫలితాల్లో వాసుకికి ఆల్ ఇండియా రెండో ర్యాంక్



జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 16(మనం న్యూస్) : జాజిరెడ్డిగూడెం మండలం అడివేముల గ్రామానికి చెందిన డిసిసి బి మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి మనమరాలు బీరవోలు సాన్వి రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో రెండవ ర్యాంక్, రాష్ట్రస్థాయిలో టాపర్గా నిలిచారు. ఈమె హైదరాబాదులోని ఖాజాగూడ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదువుతున్నారు. సీబీఎస్ఈ పరీక్ష ఫలితాల్లో 99 శాతం మార్కులు సాధించి టాపర్గా నిలిచారు. ఈ సందర్భంగా సాన్విరెడ్డిని పలురు గ్రామస్తులు, పెద్దలు అభినందించారు.

# చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్.డి.జహంగీర్**



చౌటుప్పల్, ఏప్రిల్ 16(మనం న్యూస్) : జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎమ్.డి.జహంగీర్ డిమాండ్‌చేశారు. గురువారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చౌటుప్పల్ హైద్రాబాద్‌కు దగ్గరగా ఉండడం, 60 జనాభా కలిగి ఉన్న తరుణంలో కేవలం చిన్నకొండూరు రోడ్డు, తంగడపల్లి రోడ్డు వద్ద మాత్రమే ఓపెన్ ఫ్లై ఓవర్ నిర్మించడం వల్ల బస్టాండ్‌కు వెళ్లాల్సిన బస్సులు, ఇతర వాహనాలు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. జాతీయ రహదారి అధికారులు శ్రద్ధ వహించి, బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించి వ్యాపారస్తులు, స్థానిక ప్రజలను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు ఎమ్.డి.పాషా, రాగీరు కృష్ణయ్య, నాయకులు బండారు నర్సింహా, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, తొర్పునూరి మల్లేశ్, చీకూరి ఈదయ్య, భావండ్లపల్లి స్వామి, సిలివేరు జంగయ్య, మొగుదాల రాములు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులను జాగ్రత్తగా నడపాలి

**చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్**



చౌటుప్పల్, ఏప్రిల్ 16(మనం న్యూస్) : స్కూల్ బస్సులను జాగ్రత్తగా నడపాలని చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ డ్రైవర్లకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ లోని డ్రైవర్లకు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. పిల్లలను సురక్షితంగా వారివారి గమ్యస్థానాలకు జాగ్రత్తగా చేర్చాలని తెలిపారు. బస్సులకు ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తప్పకుండా ఉండాలన్నారు. బస్సు డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలని తెలిపారు. ట్రాఫిక్ ప్రదేశాల్లో స్కూల్ బస్సులను జాగ్రత్తగా నడపాలని తెలిపారు. డ్రైవర్లు మద్యపానం చేయకూడదన్నారు. అనంతరం డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఎస్ఐలు అజయ్ భార్గవ్, ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# లైసెన్సు లేకుండా బండి నడపవద్దు

**రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన**

**హెల్మెట్ తప్పనిసరి : ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి**




కోదాడ, ఏప్రిల్ 16(మనం న్యూస్): గురువారం నాడు కోదాడ పట్టణంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో కోదాడ పట్టణం ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పాల్గొని మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రం" ప్రజా పాలన ప్రణాళికా ప్రగతి "కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పాటించవలసిన నియమ నిబంధనలను తెలియజేసినారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే, వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష పడుతుందని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దు, వాహనంపై నడిపే వారితో పాటు కూర్చున్న వారు కూడా హెల్మెట్ ని ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపొద్దు ప్రాణాలను కోల్పోవద్దు అని విద్యార్థులకు తెలియజేప్పినారు. సెల్ ఫోను లో వాట్సప్ ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ లలో పరిచయం లేని వారి రీల్స్ చూడవద్దు, లింకులు తెరవొద్దు, విద్యా విషయ పరిజ్ఞానం కోసమే సెల్ ఫోన్ ఉపయోగించాలని, సైబర్ క్రైమ్ దూరంగా ఉండాలని, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, తల్లిదండ్రులకు సంతోషాన్ని కీర్తి ప్రతిష్టలు తేవాలని, ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడాలని తెలిపినారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ట్రాఫిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో నల్గొండ విద్యుత్ ఏడీఈ



నల్లగొండ –ఏప్రిల్ 16( మనం న్యూస్) : లంచం డిమాండ్ చేసిన దేవరకొండ విద్యుత్ శాఖ ఏడీఈ సైదులు గురువారం ఏసీబీ అధికారులకు చిక్కారు. ఓ పనికి సంబంధించిన ఫైలును క్లియర్ చేసేందుకు ఒక కాంట్రాక్టర్ నుంచి రూ.30 వేలు తీసుకుంటుండగా అధికారులు మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదుతో నిఘా పెట్టిన ఏసీబీ బృందం.. నగదు స్వాధీనం చేసుకుని ఏడీఈని అదుపులోకి తీసుకుంది. కార్యాలయంలో సోదాలు కొనసాగుతున్నాయి.



## సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 16, మనం న్యూస్: సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎం ఎస్ ఓ జయ శ్రీ, సీఈవో శోభారాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, సన్న రకం బియ్యం, చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు, వంటి పథకాలపై మాట్లాడారు. నూతనంగా ప్రభుత్వం చేపట్టబోయే అల్పాహార పథకం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ మధ్యాహ్నం భోజనం, వికలాంగుల విద్యార్థులకు వాహనాలు, సేంద్రియ వ్యవసాయం పథకాల గురించి వివరించారు. తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అధికారి ప్రమోద్ కుమార్, ఎస్సై జగన్, మండల విద్యాధికారి శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 16(మనం న్యూస్) : జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన పథకాలు, అమలు విధానం, ప్రగతి వివరాలను ప్రజలకు వివరించారు . ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, రైతు భరోసా రూ.6000, మహిళా సంఘాలకు భారీ రుణాలు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, సీఐ నాగేశ్వరరావు, ఎంపీ ఓ సందీప్, ఎస్సై సైదులు, ఎంఈఓ బాలునాయక్ , డాక్టర్ నగేష్ మహిళా సంఘం అధ్యక్షురాలు స్వప్న, ఏ ఓ గణేష్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై సమావేశం

తుంగతుర్తి: ఏప్రిల్ 16, (మనం న్యూస్) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలపై మండల స్థాయి సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో వివరించారు. ముఖ్యంగా రేషన్ కార్డులు ,సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, గ్యాస్ సబ్సిడీ ,సన్నవడ్లకు రూ. 500 బోనస్, రైతు భరోసా ఎకరాకు రూ. 6000 మహిళా సంఘాలకు రుణాలు ,ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు ఇందిరమ్మ ఇళ్లు, కరెంటు సమస్యలు, త్రాగునీరు వంటి సమస్యలను పరిష్కరించాలని దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ దయానందం, ఎంఈఓ బోయిని లింగయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సీడీపీఓ శ్రీజ, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి

**ఎంపీడీవో అవిరెండ్ల జానయ్య**

**అభివృద్ధి ప్రణాళికలను చదివి వినిపించిన వివిధ శాఖల అధికారులు**

**సమస్యలు పరిష్కరించకుంటే మూకుమ్మడిగా కలెక్టర్ ను కలుస్తామన్న సర్పంచులు**

**పెడ ద్రోవ పడుతున్న యువత పట్ల ఆవేదన వ్యక్తం చేసిన ఎంఈఓ రవి**



పెన్ పహాడ్, ఏప్రిల్ 16(మనం న్యూస్): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎంపీడీవో అవిరెండ్ల జానయ్య అన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తన అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో 5947 మంది చేయూత పెన్షన్ దారులు ఉన్నారని,ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు 116 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు ఉన్నతాధికారుల సూచన మేరకు వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో 5359 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసామని షాది ముబారక్ 27 మందికి, కళ్యాణ లక్ష్మి 490 మందికి రూ.4 కోట్ల 96 లక్షల,57 వేల 536 లబ్ధిదారులకు అందించినట్లుగా తెలిపారు అదేవిధంగా నూతన రేషన్ కార్డులు కావలసినవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని 41 మంది రైతులకు సబ్సిడీపై పనిముట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో 7451 మంది గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని,వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో ఎర్తింగ్ పనులు పూర్తి చేశామని ఎక్కడైనా డ్యామేజ్ పోల్స్, లూస్ లైన్స్ సమస్యలు ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు ఎంపీ ఓ బీసు రాజేశ్వర్ మాట్లాడుతూ చేయూత పెన్షన్ కోసం అర్హులైన వృద్ధులు, వికలాంగులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఏపీవో రవి మాట్లాడుతూ మండలంలో రోజుకు 2000 మంది కూలీలతో పనులు నిర్వహిస్తున్నట్లు ఇందిరమ్మ ఇంటి పనులకు 90 రోజులు కేటాయించినట్లు జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డులు అందిస్తున్నట్లు, ఎక్కువ పని దినాలు సాధించిన మండలంగా పెన్ పహాడ్ మండలం ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు మండల విద్యాధికారి నకిరేకంటి రవి మాట్లాడుతూ మండలంలో 306 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాసినట్లుగా,వారందరికీ పరీక్ష కిట్లు జిల్లా కలెక్టర్ ద్వారా అందజేసినట్లుగా తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య లభిస్తుందని డిజిటల్ విద్యాబోధన అందజేస్తున్నట్లు అదేవిధంగా విద్యార్థులకు వారంలో మూడు రోజులు గుడ్లు మరో మూడు రోజులు రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు ఆచార్య జయశంకర్ బడిబాటను జూన్ 11 వరకు నిర్వహిస్తున్నామని, ఇంటింటికి సర్వే నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు వెళ్లేలా చర్యలు చేపడుతున్నామని ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యార్థులకు కావలసిన పెన్నులు, నోట్ బుక్స్ వంటి సామాగ్రిని కిట్ రూపంలో అందజేస్తామని,2026 - 27 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఉదయం అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. విద్యార్థులు యువత పెడద్రోవ పట్టడం పట్ల,చెడు అలవాట్లకు ఆకర్షితులు కావడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు వేసవి సెలవులలో ప్రభుత్వ పాఠశాలల రక్షణకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని, విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా మెలగాలని సూచించారు ఎస్సై కస్తాల గోపికృష్ణ మాట్లాడుతూ సర్పంచులు తమ తమ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై దృష్టి సారించాలని ప్రధాన కూడలిలో ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు అనుమానిత వ్యక్తుల సమాచారం, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, రవాణా వంటి సమాచారం అందివ్వాలని సూచించారు. అరైవ్ అలైవ్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకాలు,అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రసవాల సంఖ్య పెంచుతున్నామని, అనారోగ్య సమస్య ఏదైనా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కోరారు పెన్ పహాడ్ గ్రామ సర్పంచ్ వగ్గు రవి, లింగాల గ్రామ సర్పంచ్ గార్లపాటి స్వర్ణ, ఎన్ అన్నారం గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్ ఆయా గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలపై అధికారులను ప్రశ్నించగా అధికారులు స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈసీ మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వప్న, హనీఫా, విద్యుత్, ఇరిగేషన్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పోలీస్, మండల ప్రజా పరిషత్ తదితర శాఖల సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై మండల స్థాయి సమావేశం

అనంతగిరి ఏప్రిల్ 16 (మనం న్యూస్ ) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో హరిసింగ్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు,సర్పంచులు,ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ హాజరయ్యారు.అనంతరం మండల స్థాయి అధికారులు శాఖల వారిగా నివేదికలను అందించారు.ప్రభుత్వ పరంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపైన సంబంధిత శాఖల అధికారులు నివేదికలు సమర్పించి వివరాలను వెల్లడించారు.శాఖల వారిగా గ్రామ, మండల స్థాయిలో లబ్ధిదారుల వివరాలను తెలిపారు.రాబోవు రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందజేస్తామని,తప్పకుండా పేద,బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందుతాయని అధికారులు చెప్పారు.శాఖల వారిగా నివేదికలు అందించినపుడు సర్పంచులు గ్రామల వారిగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పట్ల చూపిస్తున్న శ్రద్ధను ఆయన అభినందిస్తూ ఎకర వరకు రైతు భరోసా ఇవ్వడం తో పాటు మిగతా రైతులందరికీ కూడా రైతు భరోసా కింద అకౌంట్లో డబ్బులు జమ చేయాలని కోరారు. ఎన్నికల హామీలు ప్రకటించిన విధంగా కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారాన్ని కూడా అందజేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా యువత మరణిస్తున్నారని యువతకి ఉపాధి లేక మద్యానికి బానిసై ప్రమాదాలకి గురవుతున్నారని ప్రభుత్వం యువతకు ఉపాధిని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఉచిత విద్య వైద్యంపై దృష్టి పెట్టి పేదలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని పూర్తిస్థాయిలో రైతులకు రైతు భరోసా అందివ్వకుండా కాలయాపన చేయడంతో పాటు కాంగ్రెస్ ఓడిపోయిన గ్రామాల్లో నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు.వీటిపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని అన్నారు.అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాన్ని అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినటువంటి పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం చేస్తుందని అన్నారు. మంత్రి,ఎమ్మెల్యే సహకారంతో మండల అభివృద్ధికి అధికార పార్టీ అండగా ఉంటుందని పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ,సంక్షేమ పథకాలు అందని వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు..కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతీ ఉద్యోగి కృషి చేయాలని కోరారు. రాబోవు విద్యా సంవత్సరం నుండి పాఠశాల,ఇంటర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం బ్రేక్ ఫాస్టుతోపాటు మద్యాహ్న భోజనమును అందిస్తుందని తెలిపారు. ఆర్థో వికలాంగులకు వాహనాలను ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు.గ్రామల్లో ఎలాంటి అవసరాలున్నా అధికారుల దృష్టికి సర్పంచులు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హిమబిందు,ఎంపివో సుష్మా,ఎస్సై నవీన్ కుమార్ ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు, వైద్యాధికారి ఫిరోజ్ వివిధ శాఖల అధికారులు,వివిధ గ్రామాల సర్పంచ్లు,ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు ఆహ్వానం

**ప్రిన్సిపాల్ ఎం సునీత**



నల్లగొండ -ఏప్రిల్ 16 (మనం న్యూస్) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టి జి ఎస్ డబ్ల్యూ ఆర్జెసిఈటి 2026 ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు తిప్పర్తి గురుకుల పాఠశాల కళాశాల బాలుర ప్రిన్సిపల్ ఎమ్ సునీత తెలిపారు. 2026 27 విద్యా సంవత్సరం గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ప్రతిభ కేంద్రాలు (సి ఓ ఈ), రెగ్యులర్ జూనియర్ కాలేజీలు,సైనిక్ కాలేజీలు,ఒకేషనల్ కాలేజీలో ప్రవేశాలు కల్పించినట్లు తెలిపారు. ఈనెల 25వ తారీకు లోపు దరఖాస్తులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రవేశ పరీక్ష మే 15 నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు వివరాల కొరకు అధికారిక వెబ్సైట్లు జ(టీజీఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్. గోవ్. ఇన్ ) సంప్రదించగలరు.

# చిలుకూరులో డిసిసిబి సేవలు ప్రారంభం

చిలుకూరు ఏప్రిల్ 16 (మనం న్యూస్):చిలుకూరులో నూతనంగా ఏర్పాటు చేసిన నల్గొండ డీసీసీబీ సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ శాఖను స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించనున్నట్లు మేనేజర్ రామకృష్ణ వెల్లడించారు. చిలుకూరు, బేతవోలు, నారాయణపురం సహకార సంఘాల (సొసైటీల) పరిధిలోని రైతులకు ఇకపై ఈ బ్యాంకు నుంచే ఆర్థిక లావాదేవీలు జరుగుతాయని, సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# మిల్లర్లు ధాన్యాన్ని తొందరగా అన్లోడ్ చేసుకోవాలి

## తాలు పేరుతో జాప్యం చేయవద్దు

## రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

నల్లగొండ– ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి) : మిల్లర్లు తాలు పేరుతో ధాన్యాన్ని అన్ లోడ్ చేసుకోవడం లో జాప్యం చేయవద్దని, అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వర త్వరగా కాంటాలు వేసి కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం రాత్రి ఆయన కనగల్ మండలం జి.యడవల్లి,కనగల్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాలు ఉన్నందువల్ల మిల్లర్లు ధాన్యాన్ని దించుకోవడంలేదని, అందువల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కాంటాలు వేయటం లేదని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలుసుకొని జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులతో కలిసి ధాన్యం కొనుగో లు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులుతో ఆయన మాట్లాడారు. ముందుగా రైతులు మాట్లాడుతూ తాలు ఎక్కువగా లేదని, అయితే మిల్లర్లు తాలు పేరుతో ధాన్యాన్ని దించుకోవడంలేదని, తెలియజేసారు.తాలు చాలా తక్కువగా ఉన్నందున తాలు తీయడం ఇబ్బంది అని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మిల్లర్లతో ఈ విషయం తాను మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంటనే కాంటాలు ఏర్పాటు చేసి త్వర త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, వర్షము వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దని చెప్పారు. ఈ విషయమై మిల్లర్లతో కూడా సమావేశం నిర్వహించి తగు చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మిల్లులకు ధాన్యాన్ని పంపించే విషయాన్ని మిల్లర్లకు ముందుగానే తెలియజేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులు తాలు,తరుగును చూసేందుకు మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. అనంతరం కనగల్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రాంపతి నాయక్ ,డిఎస్ఓ, వ్యవసాయ అధికారి, కనగల్ తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

# విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం: సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య

## చిన్నారుల సందడి మధ్య ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

తుంగతుర్తి, ఏప్రిల్ 16,(మనం న్యూస్) : ప్రతి వ్యక్తి జీవితంలో అభివృద్ధి చెందాలంటే చదువు ఒక్కటే మార్గమని, విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం అవుతుందని గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ గీతాన్ని ఆలపించి, ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య మాట్లాడుతూ...విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు ముందుండాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా చిన్నారులు తమ ప్రతిభను



ప్రదర్శిస్తూ వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. వివిధ చారిత్రక, సామాజిక పాత్రల్లో చిన్నారులు కనిపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. అదేవిధంగా పాటలు, నృత్యాలు, నాటికలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ మాట్లాడుతూ... విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయడం లో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించాలని సూచించారు. చివరగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు అందజేసి వారిని అభినందించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి అందరికీ మధుర జ్ఞాపకాలను మిగిల్చింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరుకోప్పుల ఉమా రాణి,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# లారీని ఓవర్ టేక్ చేయబోయి కారు బోల్తా.. ఇద్దరు యువకులు మృతి

తిరుమలగిరి ఏప్రిల్ 16 (మనం న్యూస్) : అతివేగశీగా లారీని ఓవర్టేక్ చేయబోయి కారు బోల్తాపడగా ఇద్దరు యువకులు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలైనాయి. ప్రత్యక్ష సాక్షులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మండలం చింతలకుంట తండా సమీపంలో కారులో ఐదుగురు యువకులు వెలిశాల నుండి మెరుగు వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో చింతలకుంట సమీపంలో ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కారు ఒక్కసారిగా.కారు అదుపుతప్పి రోడ్డుపై పల్టీలు కొట్టింది. కారు నడుపుతున్న నవీన్ తీవ్ర గాయాలపాలై ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కారులో ఉన్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వారు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న

### ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి

గజ్వేల్ ఏప్రిల్ 16 మనం న్యూస్ : అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని గజ్వేల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అగ్ని మాపకు వారోత్సవాల్లో భాగంగా గురువారం నాడు స్థానిక పీవీ నరసింహారావు బ్లడ్ బ్యాంకులో తమ సిబ్బందితో కలిసి రక్తదానాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం ఆకలి తీరుస్తుంది విద్యాదానం జీవితాన్నిస్తుంది కానీ ఒక రక్తదానం మాత్రం నిండు ప్రాణాలు నిలబెడుతుందని ఆయన అన్నారు. దానం చేసిన ప్రతి రక్తం చుక్క ఎవరిదో ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది, ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందిన రక్తాన్ని మాత్రం తయారు చేయడం వీలు కాదని దానం మాత్రమే చేయగలుగుతాం అన్నారు. ముఖ్యంగా య–ువకులు రక్తదానానికి ముందు వరుసలో ఉండాలని వారు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని యువకులకు పిలుపునిచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయసుగల వారు ఎవరైనా సరే రక్త దానం చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది అనిల్ కుమార్, శివకుమార్, ప్రభాకర్ గౌడ్, సతీష్ కుమార్ రెడ్డి, జనార్దన్, నాగభూషణం, స్వామి, వెంకటేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

## అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి : ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కంది మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.